క్లుప్తంగా

లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడిగా వినోద్



నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీకి చెందిన న్యాయవాది ఎం.వినోద్‌ను జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నిడమనూరు కోర్టులో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమిస్తూ జిల్లా న్యాయమూర్తి మంగళవారం ఉత్తర్వులు అందజేశారు.

అవగాహన సదస్సు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని అశోక్‌నగర్‌లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి పాల్గొని గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు షాహిన్, యాదమ్మ, హెల్త్ సిబ్బంది తదితరులున్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



పాఠశాలలో గోపికలు, శ్రీకృష్ణుడు వేషధారణలో చిన్నారులు

పెద్దవూర : మండలంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం పాఠశాలలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నడ్డి ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాలు అందజేత

మిర్యాలగూడ అర్బన్ : మండలంలోని తక్కెళ్లపహాడ్ గ్రామానికి చెందిన నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ వి.సతీష్‌కుమార్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆయన తల్లి ధనమ్మ చేతులమీదుగా నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నాగయ్య, ఉపాధ్యాయులు తిరుపతి, బి.లక్ష్మణ్‌నాయక్, వెంకన్న, శ్రీనివాసులు, రమాదేవి ఉన్నారు.

ఆక్రమణ భూమిని స్వాధీనం చేసుకోవాలి

గుర్రంపోడు : మండలంలోని నడికూడ గ్రామంలో ఆక్రమణకు గురైన సర్వే నంబర్ 395లో గల 7ఎకరాల 28గుంటల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఆ గ్రామస్తులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం కేవలం రెండు ఎకరాల ప్రభుత్వ భూమి మాత్రమే మిగిలిందని, ఈ భూమిని శ్మశానవాటికకు గ్రామస్తులు వినియోగించుకుంటున్నారని తెలిపారు. సర్వే చేసి 9ఎకరాల 28గుంటల భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో వడ్డగోని యాదగిరిగౌడ్, శేఖర్, ఏడుకొండలు, శ్రీను ఉన్నారు.

అధికారుల తీరుపై గ్రామస్తుల రాస్తారోకో

మిర్యాలగూడ : మండలంలోని జంకుతండాలో పోలీసులు, అధికారులు పేదల భూములను లాక్కొనేందుకు ప్రయత్నించడంతో సోమవారం గ్రామానికి చెందిన ఓ మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు మంగళవారం వెంకటాద్రిపాలెం గ్రామం వద్ద రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ స్కైలాబ్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలోని జంకుతండాలో సర్వే నెం.65లోని భూమిలో 40 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న పేదలను బలవంతంగా ఖాళీ చేయిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓ, తహసీల్దార్, డీఎస్పీలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు అశోక్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మెరావత్ విజయ్‌నాయక్, హరిచంద్‌నాయక్, చీనా, రాజేందర్, హీరా, కౌసల్య పాల్గొన్నారు.

పట్టా భూమిలోనే గ్రామపంచాయతీ భవనం నిర్మిస్తాం

జంకుతండా సర్వే నం.65లో పట్టా భూమి ఉందని, అందులో 5గుంటల భూమిని గ్రామపంచాయతీకి దానం చేశారని, అట్టి భూమిలో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించేందుకు అనుమతి తీసుకున్నామని సర్పంచ్ రవీందర్ నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో పట్టాదారులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట ధనావత్ భిక్షానాయక్, పట్టాదారులు మాలోతు చౌల్వి, మాలోతు కమిలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

మాడుగులపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు మానుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ మండలంలోని పాముల పాడు గ్రామంలో సీపీఎం నాయకులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోడిరెక్క వెంకన్న, చింతచెర్ల లింగయ్య, పిండి వెంకటరెడ్డి, సబ్బు రవీందర్‌రెడ్డి, అంజయ్య, జానయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం



మిర్యాలగూడ అర్బన్ : కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అకాడమి కోఆర్డినేటర్ టి.వెంకటరమణ, రామిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి, తదితరులున్నారు.

ఆదిత్య స్కూల్లో..

పట్టణంలోని ఆదిత్య స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మారుతీ అమరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కట్టా అనిత, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

మండలంలోని ఆలగడప ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ కంచర్ల అనంతరెడ్డి, కార్యదర్శి యానగండ్ల లింగయ్య, ముత్యాల రామకృష్ణారావు, కోల సైదులు, జ్యోతి, మమత, తదితరులున్నారు.

ఉపాధ్యాయులతోనే నవసమాజ నిర్మాణం

హాలియా : ఉపాధ్యాయులతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమని ఎంసీఎం డిగ్రీ, ఆల్ఫా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ మంజులత అన్నారు. మంగళవారం మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంసీఎం డిగ్రీ, ఆల్ఫా జూనియర్ కళాశాల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల ప్రిన్సిపాల్ మంజులత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం కళాశాల విద్యార్థులు అధ్యాపకులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. అదే విధంగా స్థానిక టైం స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జి.సత్యనారాయణ, టైం స్కూల్ డైరెక్టర్ మంద నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు కొండల్, నర్సిరెడ్డి, రామయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

అడవిదేవులపల్లి : ప్రతి మనిషి ఎదుగుదలకు చదువు ఎంతో దోహదపడుతుందని పాఠశాల హెచ్‌ఎం వెంకట్రామ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మొల్కచర్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భాగం హిమజ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎస్‌ఓ కవిత అన్నారు. మంగళవారం భారతదేశ మాజీ ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓ కవిత రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణవేణి, మీన, సుల్తానా, హిమబిందు, బ్యూలా, విమల, గంగ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన కత్తి యాదగిరిరెడ్డిని మంగళవారం పాఠశాల హెచ్‌ఎం భాగం హిమజ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

హాలియా : మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని న్యూకిడ్స్ స్కూల్‌లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల చైర్మన్ మనాది రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

దేవరకొండ : మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారాజు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎస్‌ఎస్‌పీ క్యాంపులో గల మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో పతంజలి యోగా సంస్థ గురువు పొలిశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని శాస్త్ర స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపల్ మోహనకృష్ణ, సింధు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

చందంపేట : మండలంలోని ముర్పునూతల, కోరుట్ల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎల్‌కేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించి మెమోంటో అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ లోకసాని కృష్ణారెడ్డి, నవీన్‌రెడ్డి, హెచ్‌ఎం హూన్యానాయక్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సురేష్, రాధిక, సర్పంచ్ బొల్లు అలివేలు రామకృష్ణ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో, నాగార్జున గ్రామర్‌స్కూల్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు సీహెచ్.శ్రీనివాస్, కొర్ర లోక్యనాయక్, జగదీశ్, చంద్రయ్య, సూర్యనాయక్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, నీరజ, నాగలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఆయా పాఠశాలల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పెద్దఅడిశర్లపల్లి : శ్రీసాయి కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు



దేవరకొండ : ఎంకేఆర్ కళాశాలలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



హాలియా : టైం స్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



గుర్రంపోడు : పిట్టలగూడెంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



మిర్యాలగూడ టౌన్ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పతంజలి యోగా సభ్యులు



పెద్దవూర : జెడ్పీ హెచ్‌ఎస్‌లో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



తిరుమలగిరి : రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు



చందంపేటలో..



అడవిదేవులపల్లి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

8న మెగా జాబ్ మేళా

మిర్యాలగూడ : పట్టణంలోని విజేత డిగ్రీ, పీజీ కళాశాలలో ఈనెల 8న మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ మంగళవారం తెలిపారు. ఎంఎస్‌ఎన్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదో తరగతిలో 60 శాతం, ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీలో విభాగాల్లో 55 శాతం మార్కులు కలిగి 20 సంవత్సరాలలోపు వయస్సు గల అభ్యర్థులు జాబ్‌మేళాకు హాజరుకావాలని సూచించారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

దేవరకొండ : రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 8న పట్టణంలో నిర్వహించే పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఏటీ కృష్ణ, కర్నాటి సురేష్, అంకూరి నర్సింహ, కళ్యాణ్‌నాయక్, నర్సింహారావు, గాజుల మురళి తదితరులున్నారు.

60 మందికి ఉద్యోగ అవకాశాలు

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని వెంకటాద్రిపాలెంలో గల ఇండస్ట్రీయల్ ఏరియాలో ఎంఎస్‌ఆర్ ఎయిర్ ఫిల్టర్ ఇండియా లిమిటెడ్ స్టార్టప్ కంపెనీలో ఉద్యోగాల కల్పనకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీఐ, పాలిటెక్నిక్ చేసిన 60మంది నిరుద్యోగ యువతీ, యువకులను ఇంటర్వ్యూలు చేసి ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రమావత్ రమేష్, డైరెక్టర్లు రవిచందర్, శ్యాం తెలిపారు.

సభను విజయవంతం చేయాలి

పెద్దవూర : హాలియా పట్టణంలో అక్టోబర్ 1వ తేదీన నిర్వహించనున్న బహుజన సింహగర్జన సభను విజయవంతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమళ్ల వెంకటేష్ అన్నారు. సభ విజయవంతానికై మంగళవారం మండలంలోని శిర్సనగండ్ల, పెద్దగూడెం గ్రామాల్లో బహుజన చైతన్య సైకిల్ యాత్ర చేపట్టి మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్సీరాం, ప్రధాన కార్యదర్శి ముదిగొండ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కుక్కమూడి ముత్యాలు పాల్గొన్నారు.

గుడిపల్లి మండలంలో చేర్చొద్దంటూ ధర్నా

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండలంలో తమ గ్రామాన్ని చేర్చొద్దంటూ మంగళవారం మండలంలోని చిల్కమర్రి గ్రామస్తులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. మంగళవారం గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుండగా అధికార పార్టీకి చెందిన నాయకులు పోలీసుల మద్దతుతో ప్రజాభిప్రాయ సేకరణను సజావుగా సాగకుండా అడ్డుపడ్డారని సర్పంచ్ ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాలకు చెందిన 84మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో మారుపాకుల సురేష్‌గౌడ్, పస్నూరి యుగంధర్‌రెడ్డి, కేసాని లింగారెడ్డి, చింతపల్లి సుభాష్, రహత్ అలీ, టీవీఎస్ రెడ్డి, దస్రు నాయక్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులున్నారు.

'వచ్చే ఎన్నికల్లో భగత్‌ను గెలిపించుకుందాం'



సమావేశంలో పాల్గొన్న మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు

హాలియా : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే నోముల భగత్‌కు అండగా ఉండి నియోజకవర్గంలో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని మాల సామాజిక వర్గానికి చెందిన ముఖ్యనాయకులు తీర్మానం చేశారు. మంగళవారం పట్టణంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యనమల సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి మాల సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఎమ్మెల్యే నోముల భగత్ అభ్యర్థిత్వానికి కట్టుబడి ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, మాల మాహానాడు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మమ్మ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు, నాయకులు బైరం కృష్ణ, పురం వేణు, లకుమాల లింగయ్య, కామల్ల శేఖర్, సల్యాది నగేష్, కామల్ల రాములు, చింతమల్ల పాండురంగయ్య, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని బీసీ గురుకుల విద్యాలయంలో కేంద్ర జల మంత్రిత్వ శాఖ, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, సీడబ్ల్యూసీ ఇరిగేషన్, కాడ్‌లు సంయుక్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు నీటి పరిరక్షణ, దాని ఆవశ్యకత తదితర అంశాలపై విద్యార్థులు, ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిర్వహిస్తునట్లు నిర్వహణాధికారులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక విజయవిహార్ సమావేశ మందిరంలో ఇదే విషయంపై సెమినార్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ ఆర్.తంగమని, కృష్ణానది కోఆర్డినేటర్ సర్కిల్ డైరెక్టర్ బైరి శ్రీనివాస్, డైరెక్టర్ రమేష్ కుమార్, సాగర్ డ్యామ్ ఎస్‌ఈ నాగేశ్వర్‌రావు, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఈఈలు డి.ప్రసాద్, కార్తీక్, సీడబ్ల్యూసీ అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

మిర్యాలగూడ : ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి, ప్రజాసంఘాల నాయకులు వినోద్, పాపానాయక్‌లు కోరారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట వారు నిరసన వ్యక్తం చేసి పీహెచ్‌సీ వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 11న హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల అందజేత

- ఎంపికైన ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎంలు, పీజీటీలు, టీజీటీలు, ఎస్‌జీటీలు, కేజీబీవీ ఎస్‌ఓలు

రామగిరి (నల్లగొండ) : పీజీటీలు.. ఎస్.ఉషారాణి మోడల్‌స్కూల్ చింతపల్లి, రామ్‌నాథ్ నేత మోడల్‌స్కూల్ బొత్తలపాలెం, దామరచర్ల, కె.జయంతి మోడల్‌స్కూల్ కంపాసాగర్, ఎం.నాగరాజు మోడల్‌స్కూల్ గుండ్లపల్లి, బి.మల్లయ్య మోడల్‌స్కూల్ కొర్లపహాడ్, కేతేపల్లి, జె.ఎల్లేష్ మోడల్‌స్కూల్ వల్లాల, శాలిగౌరారం, ఎ.రవి, మోడల్‌స్కూల్ కంపాసాగర్, త్రిపురారం, బి.ఆనంద్ మోడల్‌స్కూల్ కంపాసాగర్, త్రిపురారం, సీహెచ్ నాగరాజు మోడల్‌స్కూల్ వేములపల్లి, డి.సుజాత మోడల్‌స్కూల్ నేరడుగొమ్ము, ఎం.బీక్య మోడల్ స్కూల్ నేరడుగొమ్ము.

టీజీటీలు..

కె.శ్రీనివాస్ మోడల్‌స్కూల్ నిడమనూర్, ఎన్.అనిత మోడల్‌స్కూల్ వల్లాల, జి.జ్యోతి మోడల్ స్కూల్ వల్లాల, వి.పున్నయ్య మోడల్ స్కూల్, తుంగపహాడ్ మిర్యాలగూడ.

ఎస్‌జీటీలు..

జె.మమత ఎంపీపీఎస్ ఆలగడప మిర్యాలగూడ, మిర్యాల సోమయ్య ఎంపీపీఎస్ పలివెల, మునుగోడు, ఎ.శ్రీను ఎంపీపీఎస్ అడవిదేవులపల్లి, జి.ఆశలత ఎంపీపీఎస్ అడవిదేవులపల్లి, వి.మధుసూదన్‌రెడ్డి ఎంపీపీఎస్ బంజార తండా, అడవిదేవులపల్లి, పి.మౌనిక ఎంపీపీఎస్ అడవిదేవులపల్లి, కె.జితేందర్‌రెడ్డి ఎంపీపీఎస్ మారెపల్లి అనుముల, ఎం.నర్సింహారెడ్డి ఎంపీపీఎస్ కుమ్మరికుంట కాల్వ, అనుముల, ఎన్.వెంకట్‌రెడ్డి ఎంపీపీఎస్ పంగ్వానికుంట తండా, అనుముల, ఒ.సరిత యూపీఎస్ ఇబ్రహీంపేట అనుముల, ఎస్‌డీ.అహ్మద్ ఎంపీపీఎస్ పంగవానికుంట అనుముల, పి.వెంకటేశ్వర్లు ఎంపీపీఎస్ పొగిల్ల చందంపేట, ఆర్.శ్రీనివాసచారి ఎంపీపీఎస్ అంగడిపేట చండూర్, వి.సైదులు ఎంపీపీఎస్ శిర్దేపల్లి చండూర్, వి.భిక్షపతి ఎంపీపీఎస్ చండూర్, వి.పావని ఎంపీపీఎస్ బోడంగిపర్తి చండూర్, బి.శ్రీను ఎంపీపీఎస్ నర్సింహాపురం చింతపల్లి, డి.శ్రీనివాస్ ఎంపీపీఎస్ పీకే మల్లేపల్లి చింతపల్లి, గిరి వెంకటయ్య ఎంపీపీఎస్ చౌళ్లతండా చింతపల్లి, కె.రమాదేవి ఎంపీపీఎస్ చౌళ్లతండా, చింతపల్లి, కె.శివరంగాచారి ఎంపీపీఎస్ కొరమనసింగ్ తండా చింతపల్లి, ఎల్.ఇంద్రశేఖర్‌రెడ్డి యూపీఎస్ తక్కెలపలి చింతపల్లి, టి.జాన్సీరాణి, యూపీఎస్ నెల్వలపల్లి చింతపల్లి, ఎం.నారాయణరెడ్డి యూపీఎస్ ఉమ్మాపురం చింతపల్లి, బి.విజయ ఎంపీపీఎస్ నేరడ చిట్యాల, కె.శోభారాణి ఎంపీపీఎస్ చిన్నకాపర్తి చిట్యాల, ఎ.వెంకన్న ఎంపీపీఎస్ దిల్వార్‌పూర్ దామరచర్ల, కె.అలివేలు మంగమ్మ ఎంపీపీఎస్ దేవరకొండ, ఐ.శేఖర్ యూపీఎస్ ఎర్రారం గుండ్లపల్లి, కె.జయప్రకాష్‌రెడ్డి యూపీఎస్ వట్టికోడ్ గుర్రంపోడ్, కె.అరవింద యూపీఎస్ మైలారం కనగల్, ఎం. సంతోష ఎంపీపీఎస్ రేగట్టె కనగల్, షేక్ షహీదాబేగం ఎంపీపీఎస్ జి.యడవల్లి కనగల్, ఎన్ జ్యోతి ఎంపీపీఎస్ బోయినపల్లి కనగల్, ఎ.రాములు యూపీఎస్ దర్వేశిపురం కనగల్, జి.రామ్‌రెడ్డి ఎంపీపీఎస్ కట్టంగూర్, రాధ ఎంపీపీఎస్ అయిటిపాముల కట్టంగూర్, ఎస్.నారాయణ ఎంపీపీఎస్ గార్లబావిగూడెం కట్టంగూర్, వి.సత్యనారాయణ ఎంపీపీఎస్ కొండకిందిగూడెం కేతేపల్లి, డి.దామోదర్ ఎంపీపీఎస్ గాజీనగర్‌తండా కొండమల్లేపల్లి, చంద్రశేఖర్ ఎంపీపీఎస్ కరోబార్‌తండా కొండమల్లేపల్లి, ఎ.అంజయ్య ఎంపీపీఎస్ గాజీనగర్ కొండమల్లేపల్లి, ఈ.పద్మ ఎంపీపీఎస్ వేణుగోపాలపురం మాడ్గులపల్లి, ఎం.సాంబశివరెడ్డి ఎంపీపీఎస్ తోపుచర్ల మాడ్గులపల్లి, సత్తయ్య యూపీఎస్ చిరుమర్తి మాడ్గులపల్లి, ఎస్.వెంకటయ్య ఎంపీపీఎస్ ఇందుగుల మాడ్గులపల్లి, ఎ.శ్రీనివాస్‌రెడ్డి ఎంపీపీఎస్ ఎర్రగండ్లగూడెం మర్రిగూడ, డి. సీతారాములు ఎంపీపీఎస్ నాన్యతండా మిర్యాలగూడ, కె.అనంతరెడ్డి ఎంపీపీఎస్ జెడ్‌వి గూడెం మిర్యాలగూడ, ఎండీ. భషరత్‌అలీ ఎంపీపీఎస్ షాబ్‌నగర్ మిర్యాలగూడ, ఆర్.సైదులు యూపీఎస్ లక్ష్మీపురం మిర్యాలగూడ, టిసునంద యూపీఎస్ ఈదులగూడెం మిర్యాలగూడ, ఎన్.జానకమ్మ ఎంపీపీఎస్ షాబ్‌నగర్ మిర్యాలగూడ, బి.రవీందర్ యూపీఎస్ పులిపలుపుల మునుగోడు, డి.వెంకట్‌రెడ్డి ఎంపీపీఎస్ లక్ష్మీదేవిగూడెం మునుగోడు, జీ.వెంకటయ్య ఎంపీపీఎస్ కొంపల్లి మునుగోడు, జె.సునిత ఎంపీపీఎస్ జమస్తాన్‌పల్లి మునుగోడు, ఎం.సుమిత్ర ఎంపీపీఎస్ కొంపల్లి మునుగోడు, ఎండీ నూర్జహాన్ ఎంపీపీఎస్ మునుగోడు, వి.సరళ ఎంపీపీఎస్ పలివెల మునుగోడు, ఎం.నర్సయ్య ఎంపీపీఎస్ చందుపట్ల నకిరేకల్, నీలా మాధవి ఎల్‌ఎఫ్‌పీఎం నల్లగొండ, ఎండీ షాహిన్ తయ్యబ్ జీపీఎస్ మాన్యంచెల్క నల్లగొండ, నసీమున్నీసాబేగం జీపీఎస్ అబ్బాసియా కాలనీ నల్లగొండ, వై.మధుసూదన్‌రెడ్డి ఎంపీపీఎస్ మర్రిగూడ నల్లగొండ, ఎం.లలితాకుమారి జీపీఎస్ బొట్టుగూడ నల్లగొండ, పి.శ్రవణ్‌కుమార్ జీపీఎస్ పోలీస్ లైన్ నల్లగొండ, టి.భాగ్యలక్ష్మి ఎంపీపీఎస్ పెద్దాపురం, నాంపల్లి, ఎస్.సైదులు ఎంపీపీఎస్ తుమ్మలపల్లి, నాంపల్లి, బి.రామకృష్ణ యూపీఎస్ మేడారం, పీఏపల్లి, జి.రవికుమార్ ఎంపీపీఎస్ బాలాజీనగర్ పీఏపల్లి, కొత్త వెంకట్‌రెడ్డి యూపీఎస్ భీమనపల్లి పీఏపల్లి, పి.రాంబాబు ఎంపీపీఎస్ కొండాపురం పీఏపల్లి, ఎస్‌కె రిజ్వాన్ ఎంపీపీఎస్ సూరేపల్లి పీఏపల్లి, డి.నిర్మలకుమారి యూపీఎస్ పైలాన్ పెద్దవూర, ఎం.వరలక్ష్మి ఎంపీపీఎస్ పైలాన్ పెద్దవూర, పి.వినోద ఎంపీపీఎస్ బండవారిగూడెం తిప్పర్తి, పి.చక్రు, ఎంపీపీఎస్ గంగన్నపాలెం తిప్పర్తి, బి.మధుసూదన్‌రెడ్డి యూపీఎస్ బోయగూడెం తిరుమలగిరిసాగర్, కె.కమలమ్మ ఎంపీపీఎస్ దుబ్బతండా త్రిపురారం, పి.సరస్వతి ఎంపీపీఎస్ మొల్కపట్నం వేములపల్లి, హనుమంతు ఎంపీపీఎస్ తీదేడు చింతపల్లి, ఎస్.రేణుక ఎంపీపీఎస్ మల్లేపల్లి, చింతపల్లి, డి.యాదయ్య ఎంపీపీఎస్ ఉరుమడ్ల, చిట్యాల, బిల్కిస్ ఎంపీపీఎస్ దేవరకొండ, ఎం.శ్రీదేవి ఎంపీపీఎస్ కొప్పోలు గుర్రంపోడ్, వి.శివకుమార్ ఎంపీపీఎస్ మోపారిగూడెం గుర్రంపోడ్, ఎండీ. జాన్‌ఖాన్ యూపీఎస్ తుర్కపల్లి, కనగల్, ఆర్.చంద్రమ్మ ఎంపీపీఎస్ ముత్తినేనిగూడెం కనగల్, పి.సాయిలు ఎంపీపీఎస్ పరడ కట్టంగూర్, కె.వెంకటయ్య ఎంపీపీఎస్ కొర్లపహాడ్ కేతేపల్లి, జె.రాంప్రసాద్ ఎంపీపీఎస్ ఇప్పలగూడెం కేతేపల్లి, జె.విజయలక్ష్మి యూపీఎస్ చిరుమర్తి, మాడ్గులపల్లి, పి. సువర్ణ యూపీఎస్ తిరుగండ్లపల్లి మర్రిగూడ, ఆర్.యాదగిరి యూపీఎస్ లెంకలపల్లి మర్రిగూడ, ఎస్ కృపాకరచారి ఎంపీపీఎస్ తానేదార్‌పల్లి మర్రిగూడ, ఎం.స్టీవెన్ కుమార్ ఎంపీపీఎస్ ప్రకాష్‌నగర్ మిర్యాలగూడ, వి.వెంకటేశ్వర్లు ఎంపీపీఎస్ అన్నారం (బి) మిర్యాలగూడ, డి.నాగులు యూపీఎస్ ముల్కలకావుల మిర్యాలగూడ, వి.రమేష్ ఎంపీపీఎస్ జి.నకిరేకల్ మిర్యాలగూడ, వి.వెంకటేశ్వర్లు ఎంపీపీఎస్ అన్నారం మిర్యాలగూడ, ఎన్.రామేశ్వర్ ఎంపీపీఎస్ కల్వకుంట్ల మునుగోడు, జి.మేరి ఎంపీపీఎస్ తుర్కగూడెం మునుగోడు, వి.రమేష్ ఎంపీపీఎస్ నకిరేకల్, జి.రాము ఎంపీపీఎస్ మహ్మదాపురం నల్లగొండ, షాజతబస్సుం జీపీఎస్ పానగల్ నల్లగొండ, ధనుంజమ్మ జీపీఎస్ డైట్ నల్లగొండ, కె. ఉషాలత ఎంపీపీఎస్ పెద్దాపురం నాంపల్లి, ఎస్. ఆంజనేయులు ఎంపీపీఎస్ నక్కలపల్లి నార్కట్‌పల్లి, జి.మాధవిలత ఎంపీపీఎస్ నెమ్మాని నార్కట్‌పల్లి, టి.జాన్సీ ఎంపీపీఎస్ నిడమనూర్, ఎస్.సుదర్శన్ ఎంపీపీఎస్ ఇండ్లకోటయ్యగూడెం నిడమనూర్, ఎల్.రవికాంత్ ఎంపీపీఎస్ శాలిగౌరారం, కె.శకుంతల ఎంపీపీఎస్ అడ్లూరు శాలిగౌరారం, శ్రీనివాస్ ఎంపీపీఎస్ వల్లాల శాలిగౌరారం, జి.ప్రభాకర్‌రెడ్డి ఎంపీపీఎస్ చిత్తలూరు శాలిగౌరారం, ఆర్.వెంకటప్రసాద్ ఎంపీపీఎస్ తక్కెళ్లపహాడ్ శాలిగౌరారం, వై.అంజయ్య ఎంపీపీఎస్ ఆకారం శాలిగౌరారం, కె. నరేందర్ ఎంపీపీఎస్ ఎల్లాపురంతండా, తిరుమలగిరిసాగర్, వై.నరేందర్ ఎంపీపీఎస్ ఎల్లాపురం తండా తిరుమలగిరిసాగర్, బి.నాగేశ్వరి ఎంపీపీఎస్ దుగ్గేపల్లి త్రిపురారం, కె.లక్ష్మమ్మ ఎంపీపీఎస్ పెద్దదేవులపల్లి త్రిపురారం.

ఎస్‌ఓ..

సంధ్యారాణి కేజీబీవీ మునుగోడు.